# ముగింపు

"తన మార్గాన్ని ఏర్పరచుకొనడం నరుల వశములో" లేని కారణాన (యిర్మీయా 10:23), తన త్రోవకు వెలుగై యుండడానికి సహజత్వానికి అతీతమైన సహాయం కావాలి. ఈ అవసరాన్ని తీర్చడానికి, ప్రేమ పూర్ణుడైన మన దేవుడు బైబిలు అనే తన నిత్యవాక్యాన్ని మనకు ప్రసాదించాడు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండడానికి గాను" (2 తిమోతి 3:17) ఈ పవిత్ర గ్రంథం రూపింపబడింది. దాని పేజీలలో జీవమునకును, భక్తికిని కావలసినదంతయు ఉంది (2 పేతురు 1:3).

## బైబిలు యొక్క సంపూర్ణత

ప్రశస్తమైన ఆదరణ మరియు నిరీక్షణకు మూలమేమంటే – బైబిలు సంపూర్ణమైనదై ఉంది, ఉండినది, ఎల్లప్పుడు ఉంటుంది అనే అభయమే. పరిశుద్ధాత్మ తన అపొస్తలులను "సర్వ సత్యంలోనికి" నడిపిస్తాడని ప్రభువు వాగ్దానం చేశాడు (యోహాను 16:13). ఒకప్పుడు అది జరిగిన పిమ్మట, క్రొత్త బయల్పాటు లేక ప్రత్యక్షత ఎన్నడు జరుగలేదు, జరుగదు. తనకు విధింపబడిన పనిని పరిశుద్ధాత్మ ముగించినప్పుడు, "స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమములు" (యాకోబు 1:25) వ్రాయించబడి, పరిశుద్ధులకు "ఒక్కసారే అప్పగింపబడింది" (యూదా 3). పరలోకము యొక్క ఈ ఉదార కార్యము క్రీ.శ. మొదటి శతాబ్దంలోనే ముగించబడగా, మానవుని మార్గదర్శకమై బైబిలులో ఏ మార్పు జరిగించినా, అది దేవదూత ద్వారా జరిగినా సరే, చెడు మార్గమునకు త్రిప్పినట్లే ఔతుంది (గలతీ. 1:8, 9). దైవ ప్రేరేపితమైన మార్గ దర్శక గ్రంథంనుండి ఏదైనా తీసివేసినా లేక దానికి మరేదైనా కలిపినా అట్టివారి మీద పరలోకంనుండి శాపమే ప్రకటింపబడింది (2 యోహాను 9–11; ప్రకటన 22:18, 19). అభివృద్ధికరమైన దిద్దుబాటుకు లోనుకాని ఏక గ్రంథంగా బైబిలు ఉంది. "అతి ప్రశస్తమైన భాగాలు" పోయి ఉన్నట్టయితే (మార్మోను పుస్తకం; 1 నెఫి 13:26, 40లో చెప్పుకున్నట్టు), అప్పుడు, అవసరంలోనున్న పాపి మానవుడు నిస్సహాయ స్థితిలో నిలిచియుండేవాడే. అది నిజమే అయ్యున్నట్టయితే, పాపికొరకైన దేవుని ప్రేమయు, తన పరిపూర్ణమైన బైబిలును తన కరుణాహస్తంతో కాపాడుకొంటూ వస్తున్న దేవుని కాపుదలయు స్తుతింపబడేవి కావు.

"సజీవమైన," "బలముగలదైయున్న" వాక్యాన్ని (హెబ్రీ. 4:12), రాజులు, అవిశ్వాసులు, మతస్థులు వ్యతిరేకించినా, ఈ గ్రంథ ఆవిర్భానికి పరలోకం మూలమై నందున (2 పేతురు 1:21) అది మార్పులేనిది, మార్పు చేయబడనిదై ఉంది. బైబిల్లో తన భాగము గతించిపోదని యేసు ప్రభువు స్థిరపరచాడు: "ఆకాశమును భూమియు గతించునుగాని నా మాటలు ఏమాత్రమును గతించవు" (మత్తయి 24:35; యోహాను 12:48 కూడా చూడు). బైబిలు అంతటిని గూర్చి, దేవుని వాగ్దానమేమంటే, "ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (1 పేతురు 1:25).

## బైబిలు యొక్క దృఢీకరణ

పురావస్తు శాస్త్రం సత్యముతోను, బైబిలుతోను స్నేహంగా ఉంది. పాలస్తీనా భూ భాగంలో త్రవ్వకాలు జరుగుతున్న చాలా సంవత్సరాలకు, సించినాటిలోని హిబ్రూ యూనియన్ సెమినెరీ ప్రొఫెసరైన నెల్సన్ గ్లూక్ – తన యొక్కయు, తన సహచరుల యొక్కయు అన్వేషణలు బైబిలు వాస్తవాలను స్థిరపరచుతూ ఉన్నాయని వ్రాశాడు. బైబిలులోని ఏ చారిత్రక ప్రతిపాదననైనను, "పురావస్తు శాస్త్ర అన్వేషణ ఏదియు ఎన్నడూ విభేదించలేదు లేక సందేహాస్పదంగా ఉంచనూలేదు" అని అతడన్నాడు.[1]

## ముగింపు

గ్రహింపగలిగిన నమ్మికతో, క్రైస్తవులు పరలోకపు ప్రత్యక్షత యొక్క అవసరం పరలోకం బహుకరించిన గ్రంథం తీర్చుతుందని నమ్ముతూ ఉంటారు. శ్రేష్ఠ యీవులను ప్రసాదించు ప్రదాత తన కరుణా హస్తముతో ఆ బహుమానాన్ని అన్ని తరములకొరకు భద్రపరచాడు.

---

సూచనల

[1]Nelson Glueck, "New York Times Book Review," *New York Times* (28 October 1956).